క్లుప్తంగా

ఎన్నికలు ముగిసే వరకు గ్రీవెన్స్ రద్దు

జనగామ రూరల్: తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు గ్రీవెన్స్‌సెల్ రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శివలింగయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటుందని జిల్లాలోని ఉద్యోగులంతా ఎన్నికల విధుల్లో ఉంటారని తెలిపారు. ప్రజలు సహకరించాలని తెలిపారు.

సీపీని కలిసిన కలెక్టర్



జనగామ: వరంగల్ కమిషనర్ (సీపీ)గా నూతన బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝూను ఆదివారం హనుమకొండలోని పోలీసు అతిథి గృహంలో జనగామ కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. సీపీకి కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయ రంగ కార్మికులను ఆదుకోవడంలో విఫలం

జనగామ రూరల్: వ్యవసాయరంగ కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవనంలో నవంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు బిహార్‌లోని పాట్నాలో నిర్వహించే బీకేఎంయూ జాతీయ మహాసభల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మైసయ్య, పాండు, రాజు, ఎల్లయ్య ఉన్నారు.

కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి

జనగామ రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫొటోను ఇండియా కరెన్సీపై ముద్రణ చేయాలని జనగామ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడాలని ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరుపోతుల పరశురాం అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు.

అబ్దుల్ కలాంకు నివాళి

రఘునాథపల్లి: కోమళ్లలో బీజేపీ బూత్ ప్రధాన కార్యదర్శి వల్లాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్, వెంకటేషం యాదవ్, నాయకులు చందర్ నాయక్, సురేష్ పాల్గొన్నారు.

మతతత్వ, దోపిడీ రాజకీయ పార్టీలను ఓడించాలి

దేవరుప్పుల: దేశ, రాష్ట్ర ప్రగతికి అత్యంత ప్రమాదకరంగా మారిన బీజేపీ ఫాసిస్టు మతతత్వ, బీఆర్‌ఎస్ దోపిడీ పాలన రాజకీయ పార్టీలను ఓడించాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ సీసీ సభ్యుడు, కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

ఐదు స్థానాల్లో లిబరేషన్ అభ్యర్థుల జాబితా వెల్లడి

తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఐదు స్థానాల్లో పోటీ చేస్తుందని తొలి జాబితాను వెల్లడించారు. పాలకుర్తి అభ్యర్థిగా మామిండ్ల రమేష్ రాజా, వరంగల్ పశ్చిమ అభ్యర్థిగా దామెర సుదర్శన్, వర్ధన్నపేట అభ్యర్థిగా గోల్కొండ కుమార్, భూపాలపల్లి అభ్యర్థిగా మారపెల్లి మల్లేష్, వైరా అభ్యర్థిగా నూనవత్ వీరు నాయక్‌లు బరిలో నిలుస్తున్నట్లు ప్రకటించారు.

కాంగ్రెస్ కమిటీల ఎన్నిక

రఘునాథపల్లి: మండలంలోని లక్ష్మీతండా, ఎల్లారెడ్డిగూడెంలో స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా నాయకుడు మేకల నరేందర్‌ల సమక్షంలో లక్ష్మీతండాలో గ్రామశాఖ అధ్యక్షుడిగా బానోత్ భీమా నాయక్, ఉపాధ్యక్షుడిగా యామంకి రవి, ప్రధాన కార్యదర్శిగా బానోత్ మహేందర్ నియామకమయ్యారు. ఎల్లారెడ్డిగూడెం అధ్యక్షుడిగా ఆలేటి సాంబరావు, ప్రధాన కార్యదర్శిగా గంపల అబ్బయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బీఆర్‌ఎస్ బూత్ కమిటీల నియామకం

లింగాలఘణపురం: మండలంలోని వనపర్తి, నేలపోగుల, వడిచర్ల, కొత్తపల్లి, నవాబుపేట, పటేల్‌గూడెం, చీటూరు, గుమ్మడవెల్లి గ్రామాల్లో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ బూత్ కమిటీలను నియమించారు. ఎంపీపీ జయశ్రీ, జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలకు ఎంతో మేలు చేకూర్చేదిగా ఉందని అన్నారు.

'ముదిరాజ్' ఇన్‌చార్జ్‌గా అశోక్

చిల్పూరు: ముదిరాజ్ మహాసభ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన అలుగు అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ఆదివారం ప్రకటించారు.

సొంత భవనానికి మోక్షమెప్పుడో..?

- అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయం
- ఇబ్బందులు పడుతున్న పాఠకులు.
- స్థలం ఉన్నా మంజూరు కాని వైనం
- పట్టించుకోని పాలకులు



అద్దె ఇంట్లో కొనసాగుతున్న గ్రంథాలయం

రఘునాథపల్లి: విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలకు విద్యార్థులు మొదలు, సీనియర్ సిటిజన్స్ వరకు గ్రంథాలయానికి వస్తుంటారు. అంతటి ప్రాధాన్యత గల స్థానిక గ్రంథాలయానికి సొంత భవనం లేక, అద్దె భవనంలో కొనసాగుతుండడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో 1982 సంవత్సరంలో ప్రారంభం కాగా 1986లో శాఖా గ్రంథాలయంగా మారింది. 1984 నుంచి గ్రంథాలయం అంబేడ్కర్ భవనంలో కొనసాగగా, ఫోర్‌లేన్ విస్తరణలో భవనం కోల్పోవడంతో అద్దె భవనంలోకి మార్చారు. ఐదేళ్లుగా పాత ఇంట్లో కొనసాగిస్తున్నప్పటికీ పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. పక్కా భవనం కోసం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్ వద్ద గ్రంథాలయ సంస్థకు గ్రామపంచాయతీ రిజిస్ట్రేషన్ చేసింది. ఏళ్లు గడుస్తున్నా గ్రంథాలయానికి భవనం మంజూరీకి నోచుకోవడం లేదు. గ్రంథాలయంలో 1147 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో 6570 తెలుగు పుస్తకాలు, 770 ఇంగ్లిష్, 142 హిందీ, 12 ఉర్దూ పుస్తకాలతో మొత్తం 7494 పుస్తకాలు ఉన్నాయి. అద్దె గ్రంథాలయానికి పాఠకులు రావడానికి అసక్తి చూపడం లేదు. ఇటీవల ఈ అద్దె ఇంట్లోంచి గ్రంథాలయాన్ని ఖాళీ చేయాలని ఇంటి యజమాని ఒత్తిడి చేస్తుండటంతో మరో అద్దె ఇల్లు కోసం వెతుకుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి నూతన భవనం నిర్మించాలి.

రూ. 20 లక్షలతో ప్రతిపాదనలు పంపాం



కమ్యూనిటీ హాల్ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రం పక్కన గ్రంథాలయానికి స్థలం రిజిస్ట్రేషన్ చేసి ఉంది. భవనం కోసం రూ.20 లక్షలతో ప్రతిపాదనలు పంపించాం. భవనం మంజూరు కోసం ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లా.

- పి.శివకుమార్, సర్పంచ్, రఘునాథపల్లి

హామీల అమలులో నిర్లక్ష్యం


మాట్లాడుతున్న బీరప్ప

జనగామ: జిల్లాకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మరోసారి ఈ ప్రాంతానికి వస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలు ప్రశ్నిస్తున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ లింగాలఘనపురం మండలం క్లెంలో టెక్స్‌టైల్ పార్కు, కొడకండ్ల మండలంలో మినీ టెక్స్ టైల్ ఎక్కడా అని నిలదీస్తున్నారని తెలిపారు. వరంగల్ కారిడార్‌తో జనగామ నిరుద్యోగ యువతీ, యువకుల భవిష్యత్ మారిపోతుందని కాగితాలపై చూపించడమే తప్ప, ఆచరణలో నేటికి సాధ్యం కాలేదన్నారు. జనగామ ప్రజలకు గతంలో చేసిన అనేక హామీలు కలగానే మారిపోయాయని, సీఎంకు జనగామ గడ్డ మీదకు వచ్చే అర్హత లేదన్నారు.

నిరుద్యోగులను విస్మరించిన ప్రభుత్వం

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, ముఖ్యంగా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటా పార్టీ మేనిఫెస్టో కరపత్రాలతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ క్యార్రమంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ బక్క శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ గద్ద రాజు, నాయకులు గణేష్, మహేష్, నరేందర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

లాబీయింగ్ పథకాలను ప్రజలు నమ్మరు

దేవరుప్పుల: బీఆర్‌ఎస్ లాబీయింగ్ పథకాలను ప్రజలు నమ్మరని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. ఆదివారం బీఆర్‌ఎస్ మేనిఫెస్టో విడుదలపై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇచ్చిన ఉద్యోగాల క్రమబద్ధీకరణ, కనీస వేతన చట్టం అమలు చేయని కేసీఆర్ సర్కారు ప్రజాసంక్షేమ పథకాల నగదు పెంపుదల హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టబోయే గ్యారంటీ పథకాలను కాపీ కొట్టి ప్రజల్ని దగా చేసేలా ఉన్నాయని విమర్శించారు.

కేసీఆర్ మాటలు నమ్మరు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి


మాట్లాడుతున్న దశమంతరెడ్డి

జనగామ: సీఎం కేసీఆర్ మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మరని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అటకెక్కాయన్నారు. ప్రస్తుత ఎలక్షన్లు వచ్చే వరకు ప్రజలను మోసం చేస్తూనే.. ఇప్పుడు కొత్త పథకాలంటూ తెరలేపారన్నారు. కేసీఆర్ ఇచ్చిన ప్రతీ హామీను నిలబెట్టుకునే వరకు జనగామ గడ్డపై కేసీఆర్‌కు అడుగు పెట్టే నైతిక హక్కులేదన్నారు. ఈ ఏడాది అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నేలపాలు కాగా, ఎకరాకు రూ.10వేల పరిహారం ఇస్తామని రైతులను నమ్మించి, నేటికి పైసా సాయం చేయలేదన్నారు. తాగునీటి సమస్యతో పోరాడుతున్న పట్టణ ప్రజల హామీని నిలబెట్టుకోలేక పోయారన్నారు. జనగామకు ప్రభుత్వ నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాల మంజూరు ఏమైనట్లన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఉడుగుల రమేష్, సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, శానబోయిన మహిపాల్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు సంఘటితంగా ఉండాలి


నూతన కమిటీతో గట్టయ్య

చిల్పూరు: ముదిరాజ్‌లు సంఘటితంగా ఉంటూ మనలో మనకు చిచ్చుపెట్టే వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ సంఘం మండల నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజ్ కుటుంబ సభ్యులంతా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్ నాయకత్వంలోనే పనిచేస్తామని కొంత మంది కుల సంఘాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారిని తరిమికొట్టాలన్నారు. జిల్లా మత్స్య శాఖ చీఫ్ ప్రమోటర్ నీల రాజు మాట్లాడుతూ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. అనంతరం కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా కండ్లకోలు శ్రీనివాస్ (లింగంపల్లి), మండల మహాసభల ప్రచార కార్యదర్శి కొత్తపల్లి యాకరాజు, ఉపాధ్యక్షులుగా పాల రమేష్, శాగ నాగేష్, బొల్లు భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా పోలు భిక్షపతి, కార్యదర్శి గా మహేందర్, సహాయ కార్యదర్శులుగా చింతల శ్రీనివాస్, ముప్పిడి కుమార్, శివ, కోశాధికారి చామంతుల శ్రీనివాస్, సభ్యులుగా రవి, సాంబరాజు, వెంకన్న, కరుణాకర్, కనుకరాజు, సంపత్, కొత్తపల్లి యాకరాజు, నూనె భిక్షపతి ఎన్నికయ్యారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం నియోజకవర్గం ఇన్‌చార్జి అలుగు అశోక్, స్వామి, రాజు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఇందిరకు కాంగ్రెస్ టికెట్ కేటాయింపుపై హర్షం

జఫర్‌గఢ్: స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థిగా సింగపురం ఇందిర పేరును ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు బాణసంచాలు పెల్చి, స్వీట్లు పంచి ఆదివారం సంబరాలు చేసుకున్నారు. అనంతరం షాపల్లి, రఘునాథ్‌పల్లిలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. నాయకులు అన్నెబోయిన భిక్షపతి, పార్టీ మండల ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్‌రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి నూకల ఐలయ్య పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌పై విశ్వాసంతోనే పార్టీలో చేరికలు'

కొడకండ్ల: ఇచ్చిన మాటకు కట్టుబడి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగించేది కాంగ్రెస్ మాత్రమేనని ప్రజలు విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ పార్టీలో చేరుతున్నారని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. ఆదివారం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలికట్టె వెంకన్న ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి రజక, గౌడ, యాదవ, కుమ్మరి, మున్నూరు కాపు, ఎస్సీ, పెరక కుల సంఘాల నుంచి పెద్ద ఎత్తున ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

వెంకటమ్మ మృతి పార్టీకి తీరనిలోటు

పాలకుర్తి టౌన్: మంచుప్పులకు చెందని భూపోరాట నాయకురాలు కాకర్ల వెంకటమ్మ మృతి సీపీఎంకి తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మంచుప్పులలో అనారోగ్యంతో మృతి చెందిన కాకర్ల వెంకటమ్మ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు రాపర్తి రాజు, చిట్యాల సోమన్న, మచ్చర్ల సారయ్య, తూటి దేవదానం, సత్యం, నాగయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

పరామర్శ

పాలకుర్తి: మల్లంపల్లిలో మహిళా సంఘం సీఏ సెలపోజు రమేష్, కొండపురం బిక్యానాయక్ పెద్దతండాలో గుగులోత్ వెంకన్న, గుగులోత్ రక్మా అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకుని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు బాధిత కుటుంబాలను ఆదివారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. నాయకులు పోశాలు వెంకన్న తదితరులు ఉన్నారు.

మేనిఫెస్టోలో ఉద్యోగుల, కార్మికుల ప్రస్తావనేది

జనగామ రూరల్: బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో ఉద్యోగుల, కార్మికులకు ఎలాంటి పథకాలు లేవని వాటి ప్రస్తావనే కనిపించడం లేదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడారు. ప్రజలను మభ్యపెట్టే పథకాలు తప్ప ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు.

నేడు బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశం

పాలకుర్తి టౌన్: తొర్రూరులో సోమవారం నిర్వహించే బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు, ఆ పై స్థాయి కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ నియోజవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్త సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ తొర్రూరులోని చాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశానికి మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై వివరిస్తారని చెప్పారు. పుసాల శ్రీమాన్, లేగా రామ్మోహన్‌రెడ్డి, పాకనాటి దామోదర్‌రెడ్డి, సౌడ రమేష్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, కన్నయ్య, సుంకరనేని కోటేశ్వర్, రవిబాబు, రాములు, శ్రీకాంత్, కుమార్, రామరావు పాల్గొన్నారు.

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం స్వాధీనం

స్టేషన్ ఘన్‌పూర్: మండలంలోని ఛాగళ్లలో ఓ బెల్ట్ షాపులో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న రూ. 6,630 విలువ గల మద్యాన్ని ఆదివారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నియామావళికి లోబడి నడుచుకోవాలని మద్యం విక్రయించడం నేరమని ఇలాంటి చర్యలు మానుకోవాలని సీఐ సట్ల రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.


'విశ్వకర్మ యోజన'ను వినియోగించుకోవాలి

బచ్చన్నపేట: ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజనను అర్హులు వినియోగించుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని కట్కూర్‌లో విశ్వకర్మ యోజన బంధు నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ వివరాలతో కేంద్రాల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్: తానేదార్‌పల్లికి చెందిన చాగంటి రాజు(30) అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆదివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


జనగామ : ఈ సేవా రెడ్డి స్ట్రీట్‌లో తొమ్మిది అవతారాల్లో అమ్మవారు


జనగామ: లక్ష్మీగణపతి ఆలయ మండపం వద్ద


లింగాలఘణపురంలో..


రఘునాథపల్లి: అమ్మవారికి పూజ చేస్తున్న తహసీల్దార్


పాలకుర్తిటౌన్: సోమేశ్వరాలయంలో..


చిల్పూరు: మల్కాపూర్‌లో..


దేవరుప్పుల: శైలపుత్రి దుర్గాదేవి అలంకరణలో..

జిల్లా వ్యాప్తంగా శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారి పల్లకీసేవ, ఊరేగింపు, హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో మండపాల్లో భక్తిభావం వెల్లివిరిసింది.

- సాక్షి నెట్‌వర్క్


బచ్చన్నపేట: విగ్రహాలకు రూ.1.5 లక్షల విరాళం అందజేస్తున్న వెంకట్‌రెడ్డి

బీజేపీ అవకాశం ఇస్తే గెలుపు ఖాయం



జనగామ: జనగామ బీజేపీ అభ్యర్థిగా పార్టీ అవకాశం కల్పిస్తే గెలుపు తనదే అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఓయూ జేఏసీ అధ్యక్షుడు మదెల్ల సంతోష్ కుమార్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిధిలో పర్యటించిన అనంతరం జనగామలో మాట్లాడారు.

సీఎం సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఫిరోజ్

బచ్చన్నపేట: సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎంఛీ. ఫిరోజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో నేడు(సోమవారం) నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి 20 వేల మంది నాయకులు, కార్యకర్తలను తరలిస్తున్నామని, సభకు వచ్చే వారికి అన్ని రకాల సదుపాయ్యాజీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీఏసీఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, కంసాని మహేందర్‌రెడ్డి, గూడ సిద్దారెడ్డి, తుప్పతి భాస్కర్, మామిడి అయిలయ్య, మల్లేశం, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు


పాలకుర్తి: కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, ప్రజా ప్రతినిధులు

ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన మేనిఫెస్టోను విడుదల చేశారని ఆదివారం జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. ప్రధాన సెంటర్లలో బాణసంచాలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ వంద స్థానాల్లో గెలవడం ఖాయమని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ తథ్యమని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇర్రి రమణారెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, చింతకింది సురేష్, తేజావత్ గోవర్దన్, బొల్లం అజయ్, మారుజోడు రాంబాబు, పసునూరి నవీన్, నల్లా నాగిరెడ్డి, వీరమనేని యాకాంతరావు, సిందె రామోజీ, చెంద్రారెడ్డి, మేకల కళింగరాజు, నిమ్మతి మహేందర్ రెడ్డి, మల్లేషం, సుడిగెల హన్మంతు, పూర్ణచందర్, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


నర్మెట: సంబురాల్లో బీఆర్‌ఎస్ నాయకులు


కొడకండ్లలో..


రఘునాథపల్లి: మాట్లాడుతున్న బొల్లం అజయ్


బచ్చన్నపేటలో..


జనగామ రూరల్: కాళోజీ సెంటర్‌లో..


దేవరుప్పులలో..

19న బమ్మెరకు విమలక్క


పాలకుర్తి: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకుర్తి/జనగామ రూరల్: అరుణోదయ సాంస్కృతిక పోరాట అధ్యక్షురాలు విమలక్క ఈ నెల 19వ తేదీన బమ్మెరకు రానున్నట్లు సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో, జనగామ బతుకమ్మ కుంటలో బహుజన బతుకమ్మకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. బహుజన బతుకమ్మ వేడుకలకు హాజరవుతున్న విమలక్కతో కలిసి ప్రతీ మహిళ ఆడి పాడాలన్నారు. కార్యక్రమంలో సాంబయ్య, సోము, గూడ దామోదర్, ఎడవెల్లి సోంమల్లు, వీరమనేని తిరుమల్, గంగు నవీన్ శర్మ, చిదిరాల ఎల్లయ్య, మామిండ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రవళికది ప్రభుత్వ హత్యే'

దేవరుప్పుల: తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇవ్వలేక బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో నిరాశ నిస్పృహలకు గురయ్యే క్రమంలో ఆత్మహత్యకు పాల్పడిన ప్రవళికది బీఆర్‌ఎస్ ప్రభుత్వ హత్యగా సీపీఐ(ఎంఎల్)రెవల్యూషన్ ఇనిషియేటివ్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం ఒక ప్రకటనలో ఆరోపించారు. దుగ్గొండి మండలం బిక్కాజిపల్లికి చెందిన నిరుద్యోగ యువతి ప్రవళిక గ్రూప్–2 వాయిదాతో కలతచెంది హైదరాబాద్ అశోక్‌నగర్ బృందావన్ హాస్టల్లో ఆత్మహత్య చేసుకోవడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఇది టీఎస్‌పీఎస్‌సీ బోర్డు వైఫల్యాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని నైతిక బాధ్యతగా ప్రవళిక కుటుంబానికి ఎక్స్ గ్రేషియాతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధన కోసం నిరుద్యోగులు ప్రజాస్వామ్యయుత పోరాటాలను ఎంచుకోవాలే తప్ప ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు.